# సూర్య

నేటి దినపత్రిక

17 వసంతంలోకి

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

10 బుధవారం, జులై 2024 — పేజీలు: 08


## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే మాధవిరెడ్డి



కడప బ్యూరో, మేజర్‌న్యూస్ : జాతీయ ప్రధాన కార్య దర్శి, ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప గారి మాధవి రెడ్డి చంద్రబాబు నాయుడు సిఎం అయ్యాక అనేక పరిశ్రమలు రాష్ట్రానికి తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. కడప కేంద్రంగా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని మాధవి కోరారు. 10 నుండి 15 వేల మంది ఉపాధి అవకాశాలు వచ్చేలా యువతకు ఉపాధి కల్పించేలా కడపకు పరిశ్రమలు మంజూరు చేయాలని అలాగే కడప నగర శివారులో పారిశ్రామిక వాడ ఉన్నదని సుమారు 7వేల ఎకరాలు భూమి పరిశ్రమలు నెలకొల్పేందుకు సిద్దంగా ఉందని జిల్లాకు పరిశ్రమలు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని మంత్రి లోకేష్‌ను కోరిన ఎమ్మెల్యే మాధవిరెడ్డి. దీనిపై సానుకూలంగా స్పందించి మంత్రి నారా లోకేష్ పరిశ్రమలు నెలకోల్పేందు సహకరిస్తామన్నారు.

## నిర్మాణ రంగానికి ఊపిరి

**చమర్తి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**
**ఉచిత ఇసుక విధానంతో ఊపందుకున్న నిర్మాణరంగం**
**బడుగుల జీవితాలకు చంద్ర బాబు భరోసా..**



రాజంపేట,మేజర్‌న్యూస్: తెలుగుదేశం,ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఉచిత ఇసుక విధానంతో నిర్మాణరంగం తిరిగి ఊపొందుకున్నదని తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అనంతరం ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చిన సం దర్భంగా తన క్యాంపు కార్యాలయం నందు భవన నిర్మాణ కార్మికులతో కలిసి చమర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ వైకాపా పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి అడ్డగోలు విధానాల వలన, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇసుక కొనలేని స్థితికి చేరి తద్వారా అన్ని రంగాలు కుదేలయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే అధికారంలోకి వచ్చిన ఒక్క మాసంలోని ఉచిత ఇసుకను ప్రజలకు అందించడం గర్వనీయమన్నారు. భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ ఇసుక లభించక గత ఐదేళ్లలో తమంత దుర్భర జీవితాలు అనుభవించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఉచిత ఇసుక విధానంతో తిరిగి మా కుటుంబాలలో వెలుగులు నిండుకున్నాయని ఈ సందర్భంగా 6లో

## ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### రైతులను ఆదుకోవడంలో ముందుంటాం - ఉద్యానవన శాఖకు నిధులు కేటాయిస్తాం
### పారిశ్రామికంగా ప్రగతి సాధిస్తాం
### -జడ్పీ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి




కడప బ్యూరో, మేజర్‌న్యూస్ : ఉమ్మడి కడప జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని కార్మిక, రవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటు రాష్ట్రానికి, అటు దేశానికి వెన్నుముక ఉన్న రైతులను ఆదుకోవడంలో ముందుంటామన్నారు. ఉద్యానవన శాఖకు నిధులు కేటాయిస్తామని పారిశ్రామికంగా ప్రగతి సాధిస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాగే ఎన్నికల హామీలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన విధంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, ఐదు సంవత్సరాల నుంచి ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆ మేర రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి న్యాయం చేస్తామని, మాది రైతు ప్రభుత్వమని, గత ప్రభుత్వం మాదిరిగా బటన్‌లు నొక్కకుండా ఇచ్చిన హామీలన్నీ అమలుచేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జడ్పి ఛైర్‌పర్సన్ ఏ.శారద అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జాయింట్ కలెక్టర్ జి.గణేష్‌కుమార్, అన్నమయ్య జిల్లా జెసి ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్, కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, రాంగోపాల్‌రెడ్డి, యంవి.రామచంద్రారెడ్డి, కమలాపురం, మైదుకూరు, బద్వేలు, రాజంపేట ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్, డాక్టర్ సుధ, అమర్నాథ్‌రెడ్డి జడ్పీ సిఈవో సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖలో జరిగిన సమీక్షలో పలువురు సభ్యులు రైతు సమస్యలపై చర్చించి ఆదుకోవాలని కోరారు. దీనికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమాధానం ఇస్తూ రైతులకు న్యాయం చేస్తామని, రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఉద్యానవన పంట రైతులకు అండగా నిలబడి హార్టికల్చర్ హబ్‌గా ఉమ్మడి జిల్లాలను మారుస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు ఆశించిన 4లో

## కట్టుకున్నోడే కాలయముడు



**భార్య అక్రమ సంబంధం పెట్టుకుందనే హత్య..**
**ఎట్టికేలకు వీడిన దివిటివారిపల్లె హత్య కేసు మిస్టరీ..**
**చేపల వేటకు తీసుకొచ్చి భారతిని చంపేశాడు..**
**సంచలనం కలిగించిన భారతి హత్య కేసులో నిందితుడి**
**అరెస్టు వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డి**

మదనపల్లె క్రైమ్/ నిమ్మనపల్లె మేజర్ న్యూస్ : అగ్ని సాక్షిగా పెళ్లాడి నిండు నూరేళ్లు నీతో నడిచి, చావైనా రేవైనా కలసి కాపురం చేస్తానని అగ్నిసాక్షిగా ప్రమాణం చేసి పెళ్లి చేసుకున్న భర్తే భార్య పాలిట కాలయముడయ్యాడు. ఎంతో ఇష్టంగా కూలి పనులకు వెళ్లి, పగలంతా చెమటోర్చి కష్టపడి పైసలు తెచ్చి పెళ్ళాం, పిల్లలని పస్తులు లేకుండా పెంచుకుంటున్న సంసారంలో భార్య మరో వ్యక్తి మాయలో పడి అక్రమ సంబంధం పెట్టుకోవడం చిచ్చు రేపింది. భార్య అక్రమ సంభంధం పెట్టు కుందనే కోపంతో భార్యను భర్తే హత్య చేసినట్లు మదనపల్లె డిఎస్పి ప్రసాద్ రెడ్డి మంగళవారం మీడియాకు తెలిపారు. డిఎస్పీ కథనం మేరకు.. ఉమ్మడి చిత్తూరు జిల్లా, నిమ్మనపల్లె(%వీ%) దివిటివారిపల్లె వద్ద గత నెల 27రాత్రి దారుణ హత్యకు గురైన మహిళ కేసును ఛేదించినట్లు డిఎస్పి తెలిపారు. మృతురాలు పలమనేరు నాగులరాళ్లవీధికి చెందిన గణపతి భార్య భారతి (20) గా గుర్తించి హత్య కేసును 6లో

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



6లో

వార్త 8 లో

# ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడాలి

## అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాజంపేట, మేజర్ న్యూస్ ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించ బడాలని, మండలాలలో ఎటువంటి సమస్యలు ఉన్న ఉన్నా, దృష్టికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం మధ్యాహ్నం రాజంపేట ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓతో పాటు రాజంపేట డివిజన్ పరిధిలోని తహసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ ఎల్ ఏ పరిధి దాటిన సమస్యలు, సిసిఆర్సి కార్డులు తదితర అంశాలపై దృష్టి సారించి త్వరగా వాటన్నిటిని పరిష్కరించాలన్నారు. వారం వారం మండల తాసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఆర్డీవోని ఆదేశించారు. ఈ సమావేశంలో రాజంపేట ఆర్డిఓ మోహన్‌రావు రాజంపేట డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ అసంపూర్తి పనులు పూర్తి చేయండి

## ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్టాండుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయా లని ఎమ్మెల్సీ రామ గోపాల్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డిని కోరారు. మంగళవారం కడపలోని రొడ్డు భవనాల విశ్రాంతి భవనంలో ఆయన రవాణా శాఖ మంత్రిని కలిశారు. దాదాపు రూ. 2.32 కోట్ల నిధులతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టారని, కాంట్రాక్టర్ మొత్తం పనులు పూర్తి చేయడం జరిగిం దన్నారు. అయితే రూ. 32 లక్షల మేర పనులు మిగిలి ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే బస్టాండుకు సంబంధించి అవుట్, ఇన్ అప్రోచ్ పనులు పూర్తి చేసి రవాణాశాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చూడాలని కోరారు. ఈ నేపథ్యంలో మంత్రి ఆర్టీసీ ఆర్ఎం కు ఫోన్ ద్వారా మాట్లాడారు. వెంటనే వేంపల్లె బస్టాండ్ అవుట్, ఇన్ అప్రోచ్ పనులు పూర్తి చేసి త్వరితగతిన ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపిటిసి జీవి రమణ తదితర ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

## పలువురుకి షోకాజ్ నోటీసులు



రాజంపేట,మేజర్ న్యూస్ అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం ఉదయం రాజంపేట మండలం, అరుంధతివాడలో అంగ న్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, అంగ న్వాడీ కేంద్రంలోని సూపర్వై జర్‌ను ఉద్యోగులను వివిధ విషయాలపై ప్రశ్నించారు. 13 మంది పిల్లలకు గాను ముగ్గురు పిల్లలు మాత్రమే ఉండడం, మధ్యాహ్నం 12 అయినప్పటికీ భోజనాన్ని తయారు చేయకపోవడం, రిజిస్టర్‌లను సవ్యంగా నిర్వహించక పోవడంపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగ న్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయకపోవడం పట్ల ఆమెపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై సూపర్వైజర్‌కు అంగన్వాడి కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. త్వరలో ఇదే అంగన్వాడీ కేంద్రానికి మళ్ళీ వస్తానని, పూర్తిస్థాయిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలో రాజంపేట ఆర్డిఓ మోహన్‌రావు, రాజంపేట తాసిల్దార్, పాల్గొన్నారు.

# కబ్జా గురైన మున్సిపల్ స్థలాలను స్వాధీన పరుచుకోవాలి : సిపిఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ కబ్జాలకు సహకరించిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి. గత వైసిపి ప్రభుత్వంలో కబ్జాకు గురైన మున్సిపల్ స్థలాలను వెంటనే మున్సిపల్ అధికారుల స్వాధీనపరుచుకోవాలని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళ వారం నాడు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభు త్వంలో జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలని కబ్జా గురయ్యాయని పెద్దపసుపుల రోడ్డు ముద్దనూరు రోడ్డు పాత బస్టాండ్ సర్కిల్ నందు మార్కెట్లలో వివిధ ప్రాంతాలలో ఉన్న మున్సిపల్ స్థలాలన్నీ కబ్జా గురైయ్యాయని వాటిని వెంటనే మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకొని. ఆ స్థలాలలో నిర్మించిన అక్రమ కట్టడాలన్నీ తొలగించి ఆ కట్టడాలు కట్టిన కబ్జాదారుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. గతంలో ఉన్న అధి కార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని ఈ కబ్జాదారులు కబ్జా చేసి వ్యాపార నిమిత్తమై కొన్ని ప్రాంతాల్లో నివాసం ఏర్ప రచుకొని మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయాన్ని గండి కొట్టి పరిస్థితి ఏర్పడింది గతంలో కబ్జాకు సహకరించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## న్యాయవాది భూతమాపురం సుబ్బారావు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు పట్టణంలో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రముఖ న్యాయవాది భూతమాపురం సుబ్బారావు అన్నారు మంగళవారం సుబ్బారావు మాట్లాడుతూ పట్టణంలో ఆధార్ కేంద్రాలు లేక చేనేత విద్యార్థులు ప్రజలు వివరంగా ఇబ్బందుల కు గురవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి ఆధార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు సుదూర ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి ఆధార్‌కార్డు అప్డేట్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు దీనివలన ప్రజలకు విద్యార్థులకు రవాణా చార్జీలు సమయం వంటి సమస్యలు రావడం జరుగుతుందని తెలిపారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ఆర్డిఓ గాని ఎమ్మార్వోగాని ఆధార్ కేంద్రాలపై దృష్టి సాధించాలని కోరారు

# పరిపాలనలో తన మార్క్ చూపిస్తున్న ట్రిపుల్ ఐటి పరిపాలనాధికారి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ హాస్టల్ గదులను పరిపాలన అధికారి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పెనుగొండ రవికుమార్ మీ పద్ధతు లు మార్చు కొని అన్ని రకాలుగా మంచి సౌకర్యాలు కల్పించాలని హెచ్చరించారు. ఏవో పెను గొండ రవికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల హాస్టల్ గదులను తెల్లవారు జాము న ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరిపాలన అధికారి,సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ కెరటేకర్స్‌తో సహా 10 మంది ఫ్యాకల్టీ తో కలిసి హాస్టల్ గదులలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. తీఓషుఖు ట్రిపుల్ ఐటిలో గంజాయి కలకలం రేపడంతో సీరియస్‌గా తీసుకున్న పరిపాలనఅధికారి యూనివర్సిటీ లోని క్రమశిక్షణ కమిటీతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి కార్యాచరణ ను రూపొందించి, అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఇకనుండి ప్రతి బిల్డింగ్ వద్ద సెక్యూరిటీ గార్డులు రోజు తనిఖీలు నిర్వహించేలా కేర్‌టేకర్లకు ఆదేశాలు జారీచేశారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. తన దగ్గరకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్న విద్యార్థులతో మమేకం అవుతున్నారు. సెక్యూరిటీ సిబ్బంది విద్యార్థుల నుండి ఎలక్ట్రికల్ వస్తువులు రైస్ కుక్కర్, హిటర్లు, ఐరన్ బాక్సులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ శర్వాన్, వార్డెన్ కోనప్ప, క్రమశిక్షణ కమిటీ సభ్యులు వీరరాఘవారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వినోద్, కార్తీక్, బ్రహ్మం, సెక్యూరి టీకేర్ టెకర్స్ 20మంది సెక్యూరిటీ స్టాఫ్ పాల్గొన్నారు.

# మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు మాట్లాడారు. ప్రస్తుతం దయేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన సూచనలు, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాల శుభ్రత, ఆహార పరిశుభ్రత ఖచ్చితంగా పాటించాలని కోరారు. దీంతో ఆ వ్యాధులు దరిచేర కుండా నివారించ వచ్చన్నారు. అనంతరం సిహెచ్ఓ దేవి మాట్లాడుతూ వర్షా కాలంలో నీరు నిలవడం ద్వారా దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు సంభవిస్తాయన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, ఆహార పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత తప్పనిసరిగా కలిగి ఉండాలని, కాలుష్య రహిత నీటిని సేవించడంపై తగిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మల్లేశ్వరమ్మ, శ్రీకాంత్ రెడ్డి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక విధానాలపై అవగాహన

## నిర్దేశించిన స్టాక్ పాయింట్ల నుంచే తోలుకోవాలి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఉచిత ఇసుక విధానాలపై వేంపల్లె తహసీల్దార్ వెంకటేష్, సీఐ చాంద్ బాషా లు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ట్రాక్టర్ యజమానులు, రైతులకు వారు నూతన మార్గదర్శకాలను వివరిం చారు. వారు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా, నిర్వ హణ ఛార్జీలు మాత్రమే వినియోగదారులకు ఇసుకను సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇసుక కావాల్సిన వారు స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక ట్రాన్సిస్ట్ ఫారంలో వివరాలతో తమ ఆధార్ నెంబర్ నమోదు చేసి బుక్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 11 స్టాక్ పాయింట్లు ఉండగా.. వేంపల్లెకు సమీపంలోని వీరపునాయునిపల్లె, పులివెందులలో ఇసుక స్టాక్ పాయింట్లు ఉన్నాయన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన స్టాక్ పాయింట్ల నుంచే ఇసుకను తోలుకోవాలని, నిభందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎద్దుల బండ్లకు మినహాయింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి సోమశేఖర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోజు ఉచిత భోజన వసతి

## ప్రతి ఒక్కరికి ఆకలి తీర్చడమే మా ఉద్దేశం



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ కడప చెన్నై రహదారి కనుమలోపల్లి సమీపాన ఉన్న నీలకం టేశ్వర ఉమామహేశ్వర దేవస్థానం వద్ద ప్రతిరోజు మధ్యాహ్నం అందరి సహకారంతో ఉచితంగా భోజనం పెడుతున్నామని ట్రస్టు అధినేత సోమ బాబు అన్నారు ఎవరైనా కూడా దాతలు సహాయ కార్యక్రమాలు చేయ దలుచుకున్నవారు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ప్రతి ఒక్కరికి ఆకలి తీర్చడమే ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు హైవే రోడ్డుపై ప్రయాణించే వారికి వాహనాలు నిలబెట్టి అన్న ప్రసాదం పెడుతున్నామని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## వర్కర్స్ డిప్యూటేషన్ల గురించి పునరాలోచించుకోవాలి

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వర్కర్స్ డిప్యూటేషన్ల గురించి పునరాలోచించుకోవాలని చైతన్య మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు సృజన శ్రీను కోరారు. సోమవారం చైతన్య మునిసిపల్ కార్మికుల సంఘం నాయకులు ఆయన ఆధ్వర్యంలో ఈ విషయమై ప్రొద్దుటూరు మునిసిపల్ కమీషనర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాలు నుండి ప్రొద్దుటూరు మున్సిపల్ ఆఫీస్ పనిచేస్తున్న కార్మికులను ఇప్పుడు వున్న ఫలంగా శానిటేషన్ విధుల్లోకి పంపించవద్దని అలాగే మష్టరు ఉదయం ఏడున్నరకు కాకుండా 9 గంటల నుండి మష్టర్ వేసి అందరికీ సహకరించాలని గతంలో లాగానే విధుల్లోకి కార్మికులను ఆఫీస్ నందు మాత్రమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ విషయమై కమీషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# మంత్రులతో బీటెక్ రవి భేటీ



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గ సమస్యలపై మంత్రులుతో వరుస భేటీలు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నిర్వ హించారు. వాటిలో బాగంగా మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ,పశు సంవర్ధక,పాడి పరిశ్రమల,మార్కెటింగ్, సహకార, మత్స్యకారు శాఖ, మంత్రి వర్యులు కింజరాపు అచ్చంనాయుడుని, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగానే సత్య ప్రసాద్‌ని కలిసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మంత్రులకు పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలను వివరించడం జరిగింది. బీటెక్ రవి తెలిపిన విషయాలపై మంత్రులు సానుకూలంగా స్పందించి పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలను త్వరిత గతిన పరిష్కారం చేస్తాను అని బీటెక్ రవికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పట్టు పురుగులతో అధిక లాభాలు

## సిరికల్చర్ ఏడి రామమోహన్



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : బైవోల్టిన్ హైబ్రిడ్ పట్టుపురుగుల వలన అధిక లాభాలు పొంద వచ్చని సిరికల్చర్ ఏడి రామ్మోహన్ పేర్కొన్నారు మంగళవారం ఆయన పాపేపల్లి పంచాయతీ చల్ల వారిపల్లి లోబైవోల్టిన్ పట్టు పురుగులు పెంపకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బై వోల్టిన్ పట్టుగుళ్ళకు మార్కె ట్లో అధిక ధర రైతులు బైవోల్తిన్ పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టినట్ల యితే అధిక లాభాల పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం పట్టుపురుగులు పెంపకం కోసం ప్రభుత్వం రాయితీ సౌకర్యం కల్పిస్తుందని, అని తెలిపారు, ఒక ఎకరా మలబరి సాగుకు 30000 రూపాయలు ఇస్తున్నదని అయితే ఎస్సీ ఎస్టీలు 10 శాతం, ఇతర కులాల వారు 25 శాతం రైతు వాటా చెల్లించాలని, పట్టు పురుగుల పెంపకం గదికి వెయ్యిచదరపు అడుగులు కలిగిన దానికి నాలుగు లక్షల రూపాయలు,700చదరపు పట్టుగూళ్ల పెంపకం గదికి మూడు లక్ష రూపాయలు ప్రభుత్వం ద్వారా పొందవచ్చని, అయితే ఎస్సీ ఎస్టీ రైతులు 10 శాతం, ఇతరులు 25% రైతు వాటా చెల్లించాలని అన్నారుపట్టు బైవోల్టిన్ పట్టు గుళ్ళను విక్రహించడానికి మదనపల్లి మార్కెట్ అందుబాటులో ఉంది అని తెలిపారు. ఈ సౌకర్యంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిరికల్చర్ ఆఫీసర్ శ్రీనాథ్ రావు, రైతులు రమణారెడ్డి, తిమ్మారెడ్డి, చంద్రబాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బిసి చైతన్య సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా సహజీవన్ బాబు

## నియామకపత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు బి.సి.రమణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం, నిమ్మనపల్లె సర్కిల్ దగ్గర మాజి సైనికుల సంఘం కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి జాతీయ బిసి చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు బిసి రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మదనపల్లె పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ జి.సహజీవన్ బాబును ఆంధ్రప్రదేశ్ బిసి చైతన్య సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగాను మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులుగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బిసి రమణ మాట్లాడుతూ కాలాలు మారినా బిసిల భవిష్యత్తు మారడం లేదన్నారు.బిసిల్లో చైతన్యం తీసుకురావడానికి రాష్ట్రం నలుమూలల తిరిగి కమిటిలు వేస్తున్నామన్నారు.బిసిలలో చైతన్యం రావాలన్నారు.అనంతరం సహజీవన్ బాబు మాట్లాడుతూ మండల్ కమీషన్ నివేదిక అంశాలను అమలు చేయడం లేదని ఎస్సి,బీసీ వర్గీకరణ 1,2,3,4 చేపట్టలేదని,స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ళు గడిచిన బిసిలకు ఇంకా రాలేదన్నారు. 543 పార్లమెంట్ స్థానాల్లో 52 శాతం బిసిల జనాభా దమాషా ప్రకారం 275 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.బిసి కులగణన చేపట్టే వరకు తమ పోరాటం ఆగదన్నారు. భారతదేశంలో బిసిలకు ప్రజాస్వామ్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్.జె.వెంకటేష్, మునిసిపల్ కాంట్రాక్టర్ సత్య నారాయణ,మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,టిడిపి నాయు కులు ఉమేష్,మాజీ కౌన్సిలర్ రాజ్ శ్యాం,బాబ్జి,వాల్మీకి సంఘం నాయకులు లక్ష్మినారాయణ, మేదర సంఘం నాయకులు కట్ట నారాయణ, ముస్లిం యూత్ హమీద్,సయ్యద్ పాల్గొన్నారు.

# పూలు, పండ్ల తోటలకు ప్రాధాన్యత : ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వ ఆదే శాల మేరకు ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు పండ్లతోటల పెంప కంపై దృష్టి సారించేలా ఉపాధి హామీ సిబ్బంది అవగాహన కల్పించాలని ఎంపీడీవో కృష్ణమూర్తి సూచించారు. మంగళవారం ఉపాధి హామీ సిబ్బందితో జరిపిన సమీక్షలు ఆయన మాట్లాడుతూ పండ్ల తోటలతో పాటు వ్యాపార పంటలైన పూల తోటలు, మునగ తోటలు, సిరికల్చర్ పంటల కు ప్రాధాన్యత నివ్వాలన్నారు. అదేవిధంగా రైతులకు పాడి పరిశ్రమ అభివృద్ధికి పశుగ్రాసం పెంచు కోవడం, షెడ్ల నిర్మాణం, పొలం గట్లపై మొక్కల పెంపకం చేపట్టు కోవచ్చన్నారు. పురాతన బావులు కూడికతీత, ఓపెన్ వెల్స్ నిర్మాణం, రింగ్ బండ్, ఒండ్రు మట్టి తరలించుట, మట్టి గెనాలు నిర్మాణాలతోపాటు డ్రిప్పు సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి నుండే ఉపాధి హామీ ఏపీవో అంజనప్ప, ఇంజనీరు రామన్న టెక్నికల్ అసిస్టెంట్లు సహకారంతో క్షేత్ర సహాయకులు కార్యరంగంలోకి దిగిపై కనపర్చిన ప్రతి కార్యక్రమాన్ని రైతులకు, ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారు ముందుకు వచ్చేలా ఉత్తేజపరచాలని సూచించారు.

# కోన గవేశ్వర స్వామిని దర్శించుకున్న త్రిబుల్ ఐటీ డైరెక్టర్



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ త్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్త వారి కుటు ంబ సభ్యులు స్వయంభు శ్రీ కోన గవేశ్వర స్వామి దర్శించు కోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆలయం పెద్దలు పూజారి స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ కోనగవేశ్వర స్వామి ఆలయానికి భక్తులు ఎంతో నమ్మకంతో వచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుం దని, ఆలయంలో అన్నదాన కార్యక్ర ౕమాలు భక్తుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి కార్తీక మాసము మాఘ మాసంలో ప్రత్యేక పూజలు విశేష అలంకారాలు అత్యంత శోభాయమానంగా నిర్వహించడం జరుగు తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది త్రిబుల్ ఐటీ కుమార్ స్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వికలత్వ పెన్షన్లను పునరుద్ధరించాలి

## మదనపల్లి ఆర్డీఓ ఎమ్మెల్యేకి వినతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి డివిజన్ చెవిటి మూగ సంఘం ఆధ్వర్యంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా మరియు ఆర్డీఓకు వంద శాతం వికలత్వము వున్న సాంకేతిక కారణాలను చూపుతూ తొలగించిన పెన్షన్లు తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ నిరసన తెలిపి వినతిపత్రం అంద ౕజేశారు. వికలాంగులకు పించను మూడు నుండి ఆరువేల రూపాయలకు పెంచడం పైన సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు ధన్యవాదములు తెలిపారు. మదనపల్లె డివిజన్ నందు సుమారు 300 మంది చెవిటి మూగవారు ఉన్నారని,కావున వంద శాతం వికలత్వము వున్న అందరికి న్యాయం చేయాలని కోరారు. సకలాంగులను వికలాంగులు వివాహము చేసుకొన్న 15 సంవత్సరాలు పైబడిన వారికి 3లక్షలు,ప్రతి చెవిటి మూగ మహిళలకు రూ.1,500 రూపాయలు ఇవ్వాలని కోరారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లును దివ్యాంగులు వికలాంగులకు మూడువేల రూపాయలు నుండి 6 వేల రూపాయలకు పెంచడంపై మదనపల్లి డివిజన్ చెవిటి మూగ సంఘం హర్షం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో మదనపల్లి డివిజన్ చెవిటి మూగ సంఘం గౌరవ అధ్యక్షులు జి.కృష్ణ మూర్తి, అధ్యక్షులు పి.అబ్దుల్ ఖాన్,పి.మస్తాన్ వల్లి,ఎంకే భాగ్యలక్ష్మి, పి.మంజుల, వి.గంగిరెడ్డి, పవన్ కుమార్, పి.మంజుల, సునీత, పి.జయలక్ష్మి, డి.చంద్రకళ, యస్.ఖుర్షిద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రౌన్ కేంద్రానికి పోటీ పరీక్షల పుస్తకాలు బహూకరణ



కడప కల్చరల్ మేజర్ న్యూస్: నగరానికి చెందిన స్వర్గీయ లింగాల కొండారెడ్డి జ్ఞాపకార్థం ఆయన మేనకోడలు సింగిరెడ్డి శ్రీలక్ష్మి, ఆమె భర్త అమిరెడ్డి సుధాకర్ రెడ్డి (బెంగళూరు) తరపున లింగాల కొండారెడ్డి కుమారుడు వంశీకృష్ణా రెడ్డి 9వేల రూపాయల పోటీ పరీక్షల కొత్త పుస్తకాలతోపాటు తాను మరో 50 పుస్తకాలను మంగళవారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథా లయ సంచాలకులు ఆచార్య టి.రామ ప్రసాద రెడ్డికి అందజేశారు. ఈ సంద ర్భంగా సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ సింగిరెడ్డి శ్రీలక్ష్మి, ఆమె భర్త అమ్మిరెడ్డి సుధాకర్ రెడ్డి బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో ప్రస్తుతం ఉద్యోగార్థులకు పనికివచ్చే సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్.సి.ఇ.ఆర్.టి పాఠశాల, కళాశాల స్థాయి పాఠ్యపుస్తకాలు, ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎకాలజీ, స్టాండర్డ్ జి.కె, చరిత్ర, రాజనీతి, జనరల్ సైన్స్‌కు సంబం ధించిన బిట్‌బ్యాంక్, విద్యా దృక్పథాలు, గణిత శాస్త్రం (స్కూల్ అసిస్టెంట్), ఆంగ్లం (స్కూల్ అసిస్టెంట్), గణితశాస్త్ర మెథడాలజీ బిట్‌బ్యాంక్, సైకాలజీ బిట్‌బ్యాంక్, రీజనింగ్ (తెలుగు, ఇంగ్లీషు), అరిథమెటిక్ అండ్ రీజనింగ్ బిట్ బ్యాంక్, జనరల్ అవేర్‌నెస్, ఎస్.జి.టి. మెథడ్స్, హైటెక్స్ విజయ రహస్యం, ఇండియన్ పాలిటీ, ఇండియన్ ఎకానమీ, డిఎస్సీ సైన్స్, డిఎస్సీ సోషియల్, యుపిఎస్‌సి సాల్వ్‌డ్ పేపర్స్ తదితర గ్రంథాలు, లింగాల వంశీకృష్ణా రెడ్డి బహూకరించిన పుస్తకాల్లో ద ఆపిల్ కార్ట్, ద ఒడిస్సీ, టామ్ జోన్స్, వార్ అండ్ పీస్, ద ఎమరాల్డ్ స్టార్మ్, ద ఫీస్ట్ ఆఫ్ రోసెస్, ఆర్మ్స్ అండ్ ద మ్యాన్, డెడ్ సోల్స్, ప్లాటో ౕగ్రంథాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరి భూషణరావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకటరమణ, ప్రముఖ కథారచయిత డా వేంపల్లె షరీఫ్, విశ్రాంత తెలుగు ఉపన్యాస కులు కైప కుమారస్వామి పాల్గొన్నా రు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన సింగిరెడ్డి శ్రీలక్ష్మి, ఆమె భర్త అమ్మిరెడ్డి సుధాకర్ రెడ్డి దంపతులను, లింగాల వంశీకృష్ణా రెడ్డిని యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి అభినందించారు.

# రజకులకు అన్నిరంగాల్లో ప్రాధాన్యత కల్పించండి

## రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేకి రజక సంఘం నాయకుల వినతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ గనులు,భూగర్భ,ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్రను మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను రజక జాతి ముద్దుబిడ్డ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళ మాధవిని రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి మర్యాద పూర్వకంగా కలుసుకొన్నారు. మంగళవారం వారిని శాలువ,పుష్ప గుచ్చం అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక మహిళా సంఘం నాయకూలు దుర్గంపాటి పద్మజ, ఇంద్రాణి, పుష్పలత, అంజనిరాచేటి,సుబ్బు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. తమ జాతి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారి దృష్టికి తీసుకు వెళ్ళ మన్నారు. రజకులకు అన్ని విధాలుగా ప్రాధాన్యత కల్పించి ఆర్థికంగా రాజకీ యంగా విద్యపరంగా రాణించేలా అవకాశాలు కల్పించాలని కోరమన్నారు. రజకులకు రక్షణ చట్టం తీసుకురావాలని కొరామని పేర్కొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

చెన్నూరు మేజర్ న్యూస్: మండల సర్వ సభ్య సమావేశం బుధవారం ఉదయం మండల పరిషత్ సభ భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు.ఈ సమావేశానికి ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన వహిస్తారన్నారు.ఈ సమావేశానికి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరైవుతారన్నారు.సమావేశంలో రోడ్లు, పారిశుద్ధ్యం,విద్యా,వైద్యం,విద్యుత్తు,వ్యవసాయం, ఉపాధిహామీ మొదలగు అన్ని శాఖల అధికారులతో సమీక్ష జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పూర్తి సమాచారంతో ఈ సమావేశానికి తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు, మండల కో-ఆప్షన్ సభ్యులు,సర్పంచులు హాజరుకావాలని కోరారు.

# ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి



మేర న్యాయం జరగలేదని తమ ప్రభుత్వంలో అలా కాకుండా రైతు సమస్యలన్నింటిపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించిన విధానంపై పూర్తిగా సమీక్ష చేస్తామన్నారు. అనంతరం పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో అరటి సాగును ప్రోత్సహించడానికి రూ.23 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీకి యూజర్ ఏజెన్సీని గుర్తించి రైతులకు ఎప్పటిలోగా అందు బాటులోకి తెస్తారని అధికారులను ప్రశ్నించారు. వీలైనంత త్వరలోనే కోల్డ్ స్టోరేజీ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీనిచ్చారు. పలువురు జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ రైతు భరోసా కింద పెండింగ్‌లో ఉన్న నిధులను ఈ ప్రభుత్వంలో మంజూరు చేయాలని సభ దృష్టికి తేగా నిధులు మంజూరు చేస్తామని మంత్రి మండిపల్లి హామీనిచ్చారు. 2019 ఫిబ్రవరి తర్వాత భూములు కొనుగోలు చేసిన వారికి కూడా పీఎం కిసాన్ సొమ్ము ఇవ్వాలని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి కోరారు. మంత్రి సమాధానం ఇస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అభివృద్ధి పనులపై చర్చించారు. జడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజులరెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, చక్రాయపేట జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి, పలువురు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలను అధికారులు సత్కరించారు.

# మంచినీటి సమస్యను పరిష్కారం చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని పేరారెడ్డి కొట్టాలు గ్రామంలో మంచినీటి కష్టాలు శాశ్వతంగా తొలగిపోయాయి ఎండాకాలం నీటి ఎద్దడి కారణం చేత గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు పంచాయతీ అధికారులకు సమస్య గురించి పలుమార్లు విన్నవించిన వారు నామమాత్రంగా చర్యలు చేపట్టారు శాశ్వత పరిష్కారం అయితే చూపలేదు అన్నారు గ్రామ ప్రజలంతా చందా రూపంలో కొంత డబ్బు ఏర్పాటు చేసుకుని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు తమ సమస్యను విన్నవించుకున్నారు అడిగిన వెంటనే బోరు మోటారు ట్రాన్స్ ఫార్మర్ ను గ్రామ ప్రజలకు ఏర్పాటు చేశారు మంగళవారం రోజున మోటర్ బటన్ నొక్కి నీటిని వదిలారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా పరిష్కరిస్తామన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గుజ్జుల.శీను ఖాజీపేట మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి.లక్ష్మిరెడ్డి నాగేశ్వర కోన ఆలయ మాజీ చైర్మన్ గంగవరం.ఆదినారాయణరెడ్డి, డి.టీ.వీ. మురళీమోహన్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి కృష్ణచైతన్య రెడ్డి, సారే రామానాయుడు, కమలాపురంగౌస్ పల్లెగంగాధర్ బొంగుశీను, ఇండ్లసుబ్బారెడ్డి పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రెడ్డివారిపల్లె వద్ద ఇసుక నిల్వలు

- గత ప్రభుత్వం హయాంలో భారీగా నిల్వచేసిన ఇసుక డంపులు..
- కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేసిన అధికారుల బృందం...

:- 27,472 క్యూబిక్ మీటర్లు ఉన్నట్లు గుర్తింపు



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలం రెడ్డివారిపల్లె సమీపంలోని ఉన్న ఇసుక నిలువలపై అధికారులు కొరడా జులిపించారు. గత ప్రభుత్వం హయాంలో భారీగా నిల్వ ఉంచిన ఇసుకను అధికారులు పరిశీలించారు. ప్రస్తుత కలెక్టర్ శ్రీధర్ చెమకూరి ఆదేశాలతో మంగళవారం మండల అధికారుల బృందం ఇసుక నిల్వలను పరిశీలించింది. ఈ సందర్భంగా 27,472 క్యూబిక్ మీటర్ల ఇసుకను సీజ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కడప జిల్లా గండికోట నుంచి జలాలను గాలేరు – నగిరి కాలువ ద్వారా హంద్రీనీవాకు అనుసంధానం చేసేందుకు 2021 లో పనులు ప్రారంభించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండ్యం , తంబళ్లపల్లె, ములకలచెరువు మీదుగా పెద్దతిప్పసముద్రం మండలం పులికల్లు సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువకు అనుసంధానం చేసేందుకు పనులను ప్రారంభించారు. ఈ పనులకు ఇసుక అవసరమని పిటిఎం మండలం టి.సదుం సమీపంలోని పాపాగ్నినది నుంచి టిప్పర్లతో భారీగా ఇసుకను రెడ్డివారిపల్లె సమీపంలోకి తరలించి ఇక్కడ భారీగా నిల్వ ఉంచారు. ఈ విషయం ప్రస్తుత కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ దృష్టికి వెళ్లడంతో ఆయన విచారణకు ఆదేశించారు. తహసిల్దార్ అనిల్ కుమార్, సెబ్ సిఐ రామ్మోహన్, భూగర్భ,గనుల శాఖ అధికారులు సుప్రజ, దుర్గాదేవి, ఆర్ఐ వీరాంజనేయులు, సిబ్బంది చంద్రశేఖర్, రజిత ఇసుక నిలువలను పరిశీలించారు. ఇసుక పరిమాణంపై అంచనా వేశారు. మొత్తం 27,472 క్యూబిక్ మీటర్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఇసుక డంపులను సీజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. విచారణ నివేదికను కలెక్టర్ కు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రథమ ప్రాధాన్యం ఉప సర్పంచ్



చిట్వేలి, మేజర్‌న్యూస్ :అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గ్రామపంచాయతీలో ప్రజలందరి ఆరోగ్యమే బాగుండాలి అని కోరుకున్న వ్యక్తి ఆ పంచాయతీకి ఉండడం ఆ పంచాయతీ ప్రజల చేసుకున్న అదృష్టం ఎప్పుడు ఎవరు ఏమీ ఆ పంచాయతీ సర్పంచ్ ఎక్కి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు సీజన్స్ స్టార్ట్ అయిన వెంటనే పంచాయితీ మొత్తము బ్లీచింగ్ చల్లించడం ఆయనకు మొదటినుండి అలవాటు దోమలు బ్యాక్టీరియా ల వల్ల భయంకరమైన వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున పంచాయితీలోని అన్ని ప్రాంతాలలో పారిశుద్ధ్య సిబ్బందిని వెంటబెట్టుకుని పంచాయితీ మొత్తం పరిశుభ్రత పైన పూర్తి దృష్టి కేంద్రీకరించి బ్లీచింగ్ చల్లించారు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీల చేసే ఈ చిన్న నిర్లక్ష్యమే గ్రామాలలో చికెన్ గున్యా డెంగి మలేరియా లాంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అందుకే ముందు జాగ్రత్త చర్యగా తను పరిశుభ్రత పైన దృష్టి సారించాలని ఆయన తెలియజేయడం జరిగింది ఏదైనా జ్వరము దగ్గు జలుబు లాంటివి సంభవించినప్పుడు దగ్గరలో ఉన్న ఆశా కార్యకర్తను గాని ఏఎన్ఎం అనగానే సంప్రదించాలని ఉమామహేశ్వర్ రెడ్డి తెలియజేశారు

# మంత్రి మండిపల్లి ప్రసాద్‌రెడ్డికి సన్మానం



కడప మేజర్ న్యూస్ : జెడ్పీ సర్వ సభ్యసమావేశం లో పాల్గొనే నిమిత్తం ఈరోజు ఉదయం కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖమంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మంత్రికిపుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి ని కలసిన వారిలో డిటిసి మీరా ప్రసాద్, కడప ఇంచార్జ్ ఆర్టీవో వెంకటపతి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, ఎం.ఆర్.వో వెంకట రమణ, ఆర్టీసీ ఆర్ ఎం గోపాల్ రెడ్డి పలువురు అధికారులు పుష్పగుచ్ఛం అందించి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దఅష్టి సాధించిందని, రవాణా శాఖ, అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

# కట్టుకున్నోడే కాలయముడు

మొదటిపేజీ తరువాయి



సీరియస్ గా తీసుకొన్నట్లు తెలిపారు. తమదయిన స్టైల్లో సీఐ సద్గురుడు, ఎస్ఐ లోకేష్ రెడ్డి వివిధ కొనాల్లో కేసును లోతుగా దర్యాప్తు చేపట్టి గణపతిని మంగళవారం నిమ్మనపల్లె క్రాస్ లో అరెస్టు చేశారన్నారు. విచారించగ హత్యకు గల కారణాలను నిందితుడు గణపతి వెల్లడించా డని చెప్పారు. హత్య జరిగిన రోజు దివిటివారిపాల్లెకు చెందిన పొలం యజమాని రామాంజులు తన పూరిపాకలో రాత్రి వేల మహిళను ఎవరో కొట్టినట్లు గమనించి వెళ్లి, భారతిని గొంతు కోస్తుండగా అడ్డు కోగా అతడిపైనే గణపతి కత్తితో దాడి చేసి పారిపోయాడన్నారు. అప్పటికే భారతి రక్తపు మడుగులో పడి ఉండగా రామాంజులు కుటుంబీకులు గుర్తించడంతో మహిళ హత్య కేసు వెలుగు చూసిందని చెప్పారు. కాగా భారతి పుట్టినిల్లు చిత్తూరు జిల్లా పెనుమూరు అన్నారు. తల్లి దండ్రులు నెల్లూరు జిల్లా, కొవ్వూరుకు బ్రతుకు దేరవుకోసం వెల్లి అక్కడ కూలి పనులు చేస్తుంటే భారతి ప్రియుడి రవి మోజులో పడి అక్కడికి వెళ్ళిపోయిందన్నారు. ప్రియుడు రవీతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న బాధను గణపతి భరించలేకపోయాడన్నారు. ఓపిక నశించిపోయి భార్యను కాడితేర్చాలని నిర్ణయించుకున్నాడు. పథకం ప్రకారం భార్యను గణపతి తన స్వగ్రామానికి రప్పించాడు. మన పిల్లల్ని ఇద్దరిని పిలుసుకుపోదువు రావాలని కోరాడు. భారతి నమ్మి వచ్చాక చేపలు పట్టేందుకని నిమ్మనపల్లె ప్రాజెక్టుకు తీసు కొచ్చి భర్త గణపతి తన భార్యను ఈ హత్య చేసినట్లు తెలిపారు. హత్య కేసును ఛేదించడానికి ప్రతిభ కనబరసిన సిఐ, ఎస్ఐలను డిఎస్పి అభినందించారు



# మండలంలో సమస్యలను పరిష్కరించాలి : ఎంపీపీ



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు మండలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంగళవారం అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారి చెన్నూరు కొత్త రోడ్డు వద్ద ఇండ్లు ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు ఇండ్ల స్థలాలతోపాటు పక్కా గృహాలు మంజూరు చేయాలని ఆయన అధికారులను కోరినట్లు తెలిపారు.అదేవిధంగా జాతీయ రహదారి ఇరువైపులా అప్రోచ్ రోడ్లు,కొత్త రోడ్డు పైన బస్ షెల్టర్,ప్రధాన డ్రైనేజీ సమస్యలతో సమస్యలతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.చెన్నూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి(పిహెచ్‌సి)స్థల కేటాయింపు ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేయాలని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలియజేశారు.ముఖ్యంగా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఎక్కువ భాగం దళితులకు సంబంధించిన ఇండ్లు ఇండ్ల స్థలాలు కోల్పోవడం జరిగిందని నేటికీ వారు కొంతమంది బాడుగ ఇండ్లలోనే మగ్గుతున్నారని వారికి న్యాయం చేయాలని ఆయన జిల్లా సర్వసభ్య సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.

# కూలీలకు, నిర్మాణ రంగానికి ఇక మంచిరోజులే

## ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



పెండ్లిమర్రి, జూలై 9, ప్రభా న్యూస్ పెండ్లిమర్రి మండలం, పగడాల పల్లి గ్రామ సరిహద్దుల్లోని ఇసుక డంప్ యార్డ్‌ను మంగళవారం సాయంత్రం కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, మండల అధ్యక్షుడు ఎస్ పి జి ఆర్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి, స్వయంగా జె.సి.బి. ద్వారా ఇసుకను ట్రాక్టర్లో నింపిన వైనం అక్కడున్న వారందరినీఆకర్షించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, అధికారం చేపట్టిన నెలలోపే మాన్యశ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన ఇసుక పాలసీ విధానం తీసుకు రావడం ఎంతో అభినందించదగ్గ విషయమని, ఈ పాలసీ విధానం ద్వారా బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతో మేలు చేకూరుతుందని, కారణం ఏమిటంటే వారి కష్టాన్ని ఇసుక రూపంలో ఇసుకాసురులు లాగేసేవారని వాళ్ళ నుండి, విముక్తి కల్పించి, కేవలం లోడింగ్, ట్రాన్స్పోర్టేషన్ ఖర్చు వినియోగదారులు పెట్టుకుంటే ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.... ఈ విధానం మొత్తం వెలుగు డిపార్ట్మెంట్ వారి ద్వారా జరుగుతుందని, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో త్వరలో జాయింట్ కమిటీ వేస్తారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలకు రమారమీ 98 లక్షల టన్నులు లెక్కల్లో లేకుండా మాయమైందని మరి జగన్‌మోహన్ రెడ్డి ఇంటికి వాడుకున్నాడో, పక్కింటికి పంపాడో తెలియదని దీని విలువ సుమారు 50 వేల కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ వర్మ, మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి,, డిప్యూటీ తహసిల్దార్ అంజనా గౌరీ, ఆర్ ఐ శ్రీనివాసులు, వెలుగు ఏపీఓ,పుట్ట లక్ష్మి రెడ్డి, అన్నమయ్య, కొత్తూరు కిషోర్‌కుమార్‌రెడ్డి, వెల్లటూరు సాంబ శివరెడ్డి, సింగపూర్ రాజా, నాగాయ పల్లి నరసింహారెడ్డి, శివ కోటిరెడ్డి టిడిపి మండల అధ్యక్షులు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన జయచంద్ర రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్చార్జ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సోమవారం రాత్రి మంగళగిరి టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సమస్యలు పై చర్చించారు.

# పదవుల కోసం పాకులాట?!

## ఎవరికివారుగా ప్రయత్నాల జోరు







రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఇటీవల సార్వత్రిక ఎన్నికలలో పనిచేసిన కొంతమంది రాజకీయ ద్వితీయ శ్రేణి నాయకులు కార్పొరేషన్ పదవులు కోసం ఎవరికి వారుగా ప్రయత్నాలు చేసుకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా నియోజకవర్గంలోని ఐదు మండలా ల్లోని ఒక మోస్తరు విలువ చేసే నాయకులు ఎవరికి వారుగా కార్పొరేషన్ చైర్మన్ పదవులు కోసం ప్రయత్నాలను జోరుగా చేసుకుంటున్నారు. గత నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పూర్తిస్థాయిలో వైసిపి నేలమట్టం కావడంతో ఉమ్మడి కూటమి గెలుపు కోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక స్థాయి కలిగిన నాయకులు రాష్ట్ర, కేంద్ర పార్టీ కార్యాలయాల్లో పదవుల కోసం లాబియింగ్ ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తున్నారు. ఇదే కోవలో జనసేనకు మొట్టమొదటిసారిగా అభ్యర్థిగా ఎంపికైన డాక్టర్ యనమల భాస్కర్ కు ముందు టికెట్ లభించినా చివరి నిమిషంలో కొన్ని కారణాల వల్ల టికెట్ లభించలేదు. అయినా ఆయన తమ నాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచన మేరకు ఎటువంటి ప్రయత్నం చేయకుండా వీర విధేయుడుగా పవన్ కళ్యాణ్ వద్ద అభిమానాన్ని సంపాదించుకున్నాడు. జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్‌తో సత్సంబం ధాలు మెరుగుపరుచుకుని తనకంటూ ఒక రాజకీయ పరిజ్ఞానాన్ని సంపాదించు కొని ఏదో ఒక రూపంలో అధిష్టానం వద్ద నుండి ఒక పదవిని సంపాదించు కోవాలని కృతనిశ్చయంతో యనమల భాస్కర్ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఇదే ఉమ్మడి పార్టీ అయినా బిజెపి నందు రాష్ట్రస్థాయిలో పేరు ఉన్న పనతల సురేష్ గతంలో రైల్వే కోడూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా నిలబడడం తర్వాత జిల్లాలోని బద్వేల్ నందు బై ఎలక్షన్లలో అభ్యర్థిగా నిలబడి దాదాపు 25 వేల ఓట్లకు పైగా సంపాదించుకొని బిజెపి అధినాయకత్వా నికి పూర్తిస్థాయిలో గుర్తింపగలిగిన నాయకులు పనతల సురేష్. ఆయన కూడా ఉమ్మడి పార్టీలో తనకంటూ ఏదో ఒక పదవి కావాలనే ఉద్దేశంతో అధిష్టానానికి మొరపెట్టుకున్న విషయం విధితమే. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో గత ఎన్నికలలో ఎమ్మెల్యేగా నిలబడి ఓడిపోయిన పంతగాని నరసింహ ప్రసాద్ తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ తమ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్‌తో చక్కటి సత్సంబంధాలను కలిగి ఉండడం వారు ఏదో ఒక రూపంలో పదవిని అప్పగిస్తారనే ఆయన వంతు ప్రయ త్నాలు కూడా ముమ్మరంగా చేస్తున్నారు. ఉమ్మడిగా అభ్యర్థిని గెలిపించు కున్న రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎవరికి ఏ పదవి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

# మంత్రి నారా లోకేష్‌ని కలిసిన టి.సుదర్శన్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో ఐటి మంత్రి నారా లోకేష్‌ను రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు టి.సుదర్శన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్య లను వారి దృష్టికి తీసుకెళ్లారు. నియోజక వర్గంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని జయచంద్రారెడ్డి పక్కన పెడుతున్నారని, తంబళ్లపల్లి టీడీపీ ఇంఛార్జ్ అనుసరిస్తున్న విధానాలతో పార్టీకి తీవ్ర నష్టం జరగడంతోపాటు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వారికి ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని మంత్రికి వివరించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో నెలకొన్న పరిస్థితులను అధిష్టానం పరిగణలోకి తీసుకొని చక్కదిద్దడం తో పాటు పార్టీ కోసం అంకితభావంతో సేవలు అందించిన వారికి గౌరవం, గుర్తింపు నివ్వాలని కోరడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం తెలుగు దేశం పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరడం జరిగిందన్నారు. పార్టీ ఇంచార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి నిస్వార్థంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న వారిని కాదని తంబళ్ల పల్లి నియోజకవర్గం అంగళ్ళు, ములకలచెరువు సంఘటల్లో ప్రమేయం వున్న వారికి ప్రాధాన్యత ఇస్తూ, అందలం ఎక్కిస్తున్నారని మంత్రికి కూలంకషంగా వివరించినట్లు తెలిపారు. మంత్రి లోకేష్ అన్ని విషయాలను సావదానంగా విని నియోజకవర్గంలో అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి తీవ్రనష్టం కలిగిస్తున్న ఇంచార్జిని మార్చే అంశాన్ని పరిశీలించాలని కోరడం జరిగిందన్నారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణం లోని శ్రీనివాస్ నగర్ లో పి.వెంకటమ్మ (49) మహిళ అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,సుమన్ బాబు,గౌస్, తదితరులకు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలసి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ అమరావతిలో మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రొద్దుటూరు వాసి అయినా సత్య కుమార్ యాదవ్‌ను కలసి ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రి నందు వైద్యులు,నర్సుల కొరత, కార్పొరేట్ ఆసుపత్రికి అనుగుణంగా జిల్లా ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎన్నికల హామీలో భాగంగా ప్రొద్దుటూరుకు మెడికల్ కాలేజీని తీసుకొస్తామని చేప్పారు. ప్రణాళిక రూపొందించవలసినదిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మంత్రిని కోరారు.

# నిరుపేదల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

## తహశీల్దార్ బ్రహ్మయ్య



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో రెవెన్యూ సమస్యలు తోపాటు నిరుపేదల సమస్యలు పరిష్కారానికి అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని తాసిల్దార్ బ్రహ్మయ్య సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. పనుల కోసం కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఉచిత ఇసుక విధివిధానాలు ఇంకా రాలేదని త్వరలో ఉచిత ఇసుక పంపిణీ పై ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ ఉంటుందన్నారు. రెవెన్యూ అధికారులు సైతం సమస్యల పరిష్కారంలో చొరవ చూపేలా సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. ఆయన వెంట వీఆర్వోల సంగంకార్యదర్శి రమణ, మంజునాథ్, భద్రయ్య, శ్రీరాములు, విశ్వం భరదర నాయుడు వీఆర్వోలు పాల్గొన్నారు.

# నిర్మాణ రంగానికి ఊపిరి

మొదటిపేజీ తరువాయి



చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ రోడ్డు రవాణా రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ అధికార ప్రతినిధి అమ్మినేని అజయ్ కుమార్,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి అబు బకర్,రాజంపేట మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే కరీమ్, శవనవారి పల్లి సర్పంచ్ కోటయ్య నాయుడు,సీనియర్ నాయకులు జీ,వి సుబ్బరాజు,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,హస్తివారి పల్లెరామ్మోహన్ రాజు,ఒంటిమిట్ట శివారెడ్డి, బోడిచెర్ల శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు రంతూ, మల్లికార్జున,సాలాబాదు చౌడయ్య,లక్ష్మీ రెడ్డి,మౌలాలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేముల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పిచికారి



వేముల మేజర్న్యూస్: వేముల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము లో దోమల నివారణ కొరకు మంగళవారం ఉదయం ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ నీ మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆద్వర్యం లో చేయడమైనది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మట్లా డుతూ హాస్టల్ సెలవులు పూర్తి చేసుకొని పునః ప్రారంభించడంతో ముందుస్తు జాగ్రత్త చర్యలుగా జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనదీ అని,ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యెక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది అన్నారు. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపో తుంది అని సిద్ధయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ శారదా. ఏ.ఎన్.యం. వసుంధర పాల్గొన్నారు.

## కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతి

### విద్యార్థి యువజన సంఘాల నాయకులు

కడప, మేజర్న్యూస్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం నాడు కడపకు వచ్చిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆర్అండ్ బి అతిధి గృహంలో కలిసి కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిడియస్ య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బారాయుడు, ఏఐఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.జయవర్ధన్ లు మాట్లాడుతూ.. ఏటా నిరుద్యోగులు లక్షలాది మంది ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని తద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది ఉద్యోగాలు దొరుకుతాయి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రంలో ద్వారా విజ్ఞప్తి చేశారు.

## విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వేంపల్లె, మేజర్న్యూస్: ప్రతి కార్మికుడు విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 18 రకాల చేతివృత్తి దారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వేంపల్లె నుంచి 150 మంది వరకు ఉచిత శిక్షణ పొందారని, త్వరలో వీరికి పనిముట్లను కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. అలాగే ఉపాధి కోసం రూ. లక్ష వరకు రుణ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఉపాధి పొందేందుకు ప్రతి కార్మికుడు విశ్వకర్మ యోజన పథకాన్ని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మొక్కలు నాటిన కెనరా బ్యాంక్ సిబ్బంది



పుల్లంపేట, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పుల్లంపేటలోని ఎస్ బి వి డి సభ విద్యాసంస్థల ప్రాంగణమునందు కెనరా బ్యాంకు మేనేజర్ నవీన్ రాజు, అసిస్టెంట్ మేనేజర్ దిలీప్ కుమార్ రెడ్డి తమ సిబ్బందితో చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు నాటడం వలన ప్రస్తుత పరిస్థితులలో మానవ జాతికి ఎంతో అవసరమని, ప్రాణ వాయువు కావాలం టే చెట్లు నాటడం ఒక్కటే మార్గమని,కావున ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, భవిష్యత్తు ను కాపాడాలని వారు కోరారు.

## ఉచిత ఇసుక పాలసీ ప్రజలకు ప్రయోజనకరం...

### మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య




ప్రొద్దుటూరు మేజర్న్యూస్ ఉచిత ఇసుక పాలసీ ప్రజలకు ప్రయోజనకర మని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య అన్నారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు చెప్పిన విధంగా అధి కారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక పాలసీ తీసికొని వచ్చారని, దీని ద్వా రా కేవలం రవాణా, సీనరీ ఛార్జ్, జీఎస్టీ చెల్లించడం వలన ఇసుక లబ్ధిదారులు పొందవచ్చని వివరించారు. ఉచిత ఇసుక పాలసీ వలన పేదల సొంతింటి కల నెరవేరనుందని, భవన నిర్మాణ రంగం ఊపందుకోనున్నదని తెలిపారు. ఉచిత ఇసుక పాలసీ జీవో 43ను విడుదల చేయడం అభినందనీయమని, ఈ జీఓ రావడంతో ఇసుక పాలసీ పై వున్న పూర్వ జీఓలన్నీ రద్దయాయని తెలిపారు. గత ప్రభుత్వం ఇసుకలో 50 వేల కోట్లు దోపిడీ చేసిందని, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇసుకలో భారీ కుంభకోణం చేశారని ఆరోపించారు. ప్రొద్దుటూరులో జగనన్న కాలనీ నిర్మాణాల పేరుతొ కోట్ల రూ పాయల ఇసుకను వైకాపా నాయకులతో కలసి అధికారులు దోచుకున్నారని విమర్శించారు. త్వరలో అవినీతి చేసిన అధికారులమీద చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వ ర్లు, మాజీ కౌన్సిలర్ పొడావుల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో యుద్ధ ప్రాథమిక పనులు





సిద్ధవటం, మేజర్న్యూస్ : చినుకు పడితే చెరువు కుంటలా మారుతున్న అంగన్వాడి భవనం వద్ద.. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగింది. సిద్ధవటం మండలం జ్యోతి గ్రామపంచాయతీలో విసిట్ చేసిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి దృష్టికి గ్రామ సమస్యలపై సంబంధిత గ్రామస్థులు, మీడియా ప్రతినిధులు తీసుకురావడం జరిగింది.. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్.. నీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి, తక్షణమే సమస్యను బాగుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఆ మేరకు సోమవారం జ్యోతి గ్రామ సచివాలయ కార్యదర్శి శివయ్య దృష్టి సారించి.. గ్రామ సర్పంచ్ సుబ్బమ్మ సహకారంతో.. నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో మట్టిని తోలించి.. అంగన్వాడీ పరిసరాలను పరిశుభ్రంగా చేయించడం జరిగింది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చూస్తూ.. జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## దివ్యాంగ చిన్నారులకు వీల్ చైర్లు పంపిణీ



వేంపల్లె, మేజర్న్యూస్: స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలోని చిన్నారు లకు వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం చైతన్య మహిళా మండలి దాదాపు రూ.2 లక్షల విలువ చేసే 20 వీల్ చైర్లు పంపిణీ చేసినట్లు ఐఈఆర్టీ యశోద వెల్లడించారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ఐఇ జిల్లా కోఆర్డినేటర్ కేశవరెడ్డి, ఎంఇఓలు జాఫర్, స్టాలిన్, పాస్టర్ స్టీఫెన్ పాల్, చిల్డ్రన్ హెూం ప్రెసిడెంట్ మేరి ఎస్టేర్, రిట్కైర్డ్ వార్డెన్ నాగన్న లు హాజరై మాట్లాడారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రత్యే కంగా బాల బాలికలు, మహిళల అభివృద్ధి కోసం చైతన్య మహిళా మండలి కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. అలాగే స్వయం ఉపాధి పనులు కల్పించి, అవకాశాలు ఇవ్వడం సంతోషకరమన్నారు. అలాగే నీటి బోర్లు వేసి ప్రజల దాహార్తిని తీర్చడానికి చైతన్య మహిళా మండలి చేసే సేవలపై కొనియాడారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని చైతన్య మహిళా మండలి డైరెక్టర్ మైకల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజేశ్వరి, ఐఈఆర్టీ సుజాత, ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సచివాలయంలో మంత్రులతో బత్యాల భేటీ

రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

వివిధ శాఖల మంత్రులను కోరిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం అమరావతిలో మంగళవారం నాడు జలవనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు., విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టి పాటి రవికుమార్, ప్రొహిబిషన్ , ఎక్సైజ్ – గనులు , భూగర్భ శాస్త్ర శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర., వ్యవసాయ, పశుసంవర్ధక, మార్కెటింగ్, సహకార మరియు మత్స్య శాఖ మంత్రివర్యులు కింజారపు అచ్చెన్నాయుడు ని కలిసి రైల్వేకోడూరు, రాజంపేట అభివృద్ధి విషయాలపై మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాలు జిల్లా, మెడికల్ కాలేజ్ లేకుండా పోయా, అన్నమయ్య డ్యాం వైసీపీ నాయకులు స్వలాభం కోసం తెగిపోయేలా చేసి ఎన్నో ప్రాణాలు పొట్టను పెట్టుకున్నారని ఇప్పటికీ చుట్టుపక్కల చాలా ప్రాంతాల్లో తాగునీరు సాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే రాజంపేట,రైల్వేకోడూరు నియోజకవర్గాలు అభివృద్ధిలో రాష్ట్రంలోనే చాలా వెనకబడి ఉన్నాయని ఈ రెండు నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే పలు సమస్యలను వినతిపత్రాల రూపంలో కూడా బత్యాల గారు వివిధ శాఖల మంత్రులకు అందజేయగా దీనికి అందరూ మంత్రులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాష్ట్ర నాయకులు సోమలరాజు చంద్రశేఖర్ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కస్తూరి సుధాకర్, సింగనమల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# శాఖాహార సద్భావన యాత్ర



పీలేరు మేజర్ న్యూస్ : కొటాల జేతవనం పిరమిడ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పీలేరు నందు శాఖాహార ర్యాలీ శ్రీ బ్రహ్మర్షి పితామహ పత్రి మహారాజ్ ఆశీస్సులతో సుమారు 800 మంది పిరమిడ్ మాస్టర్లు పాల్గొని శాఖాహారం యొక్క విశిష్టతను, విలువలను ప్రజలకు తెలియజేశారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం మానవుని ఆహారం పూర్తి శాకాహారమేనని, ఆదిమానవుల కాలంలో ఆహారం పట్ల అవగాహన లేని సమయంలో అన్ని జీవులను చంపి తినడం తప్ప నాగరికత వచ్చిన ప్రపంచానికి మనం ముఖ్యంగా మన భారతదేశంలో ఆధ్యాత్మిక సంపద, సనాతన సంపద తెలిపిన ఒకే ఒక్క మాట మానవుని ఆహారం శాఖాహార మాత్రమేనని, కానీ మనం విదేశీయుల ప్రలోభాలకు లొంగి జంతువులను మరిగి మాంసభక్షణ మొదలుపెట్టి ఆ జీవులన్నీ మనకోసమే పుట్టాయని ఒక అపోహలో జీవిస్తున్న వారికి పత్రీజీ గారు మనందరం శాఖాహారులమేనని, శాఖాహారమే తినాలి అనే ప్రభోధాన్ని పిరమిడ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో వివరించారు. ఈ కార్యక్రమం వైభవంగా జరిగినది. ఆంధ్ర, తెలంగాణ,కర్నాటక తదితర రాష్ట్రాల నుండి పిరమిడ్ మాస్టర్స్ పాల్గొన్నారు. జేతవనం పిరమిడ్ సెంటర్ నందు సుధాకర్ శరీరం విడచి సంవత్సరమైన సందర్భంగా మూడురోజులు అమరోత్సవంలో భాగంగా పీలేరులో శాఖాహార ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు ముఖ్య కారకుడు మాస్టర్ ప్రభాకర్,పలమనేరు బాలాజీ, సంగీతంలో పిప్పళ్ళ ప్రసాదరావు, గణేష్ రాయచోటి, సతీష్ చింతామణి, కందుకూరు అనంతపురం కర్నూలు జిల్లాల నుండి అనేకమంది మాస్టర్స్ పాల్గొన్నారు.

# నాటు సారా అమ్ముతున్న మహిళ అరెస్ట్



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ :నాటు సారా అక్రమంగా అమ్ముతున్న మహిళను మంగళవారం మదనపల్లె పోలీసులు అరెస్టుచేశారు. నిందితురాలి అరెస్టుకు సంబంధించి తాలూకా ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మదనపల్లె మండలం లోని నడిమితండా గ్రామానికి చెందిన బుక్యే లక్ష్మమ్మ (58) స్థానికులకు నాటు సారా విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి లక్ష్మమ్మ ఇంటి ఆవరణలో సోదాలు జరపగా, అమ్మకానికి సిద్ధంగా ఉన్న 10 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

# ట్రాన్స్ఫార్మర్ దిమ్మల నిర్మాణంలో జాప్యం



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ఓబులవారిపల్లి మండల పరిధిలోని అయ్యప్ప రెడ్డిపల్లి కొర్లకుంట గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్ దిమ్మలు కట్టి మూడు రోజులు గడుస్తున్నా నీరు పోయకపోవడం పట్ల పలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి విద్యుత్ శాఖ వారిని వివరణ కోరగా ప్రైవేటేజెన్సీకి ట్రాన్స్ఫార్మర్ కాంట్రాక్ట్ అప్ప చెప్పడం జరిగిందని నిర్మాణంలో లోటుపాట్లను పునర్ పరిశీలించి సరి చేస్తామని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఏ.ఈ. కిరణ్ తెలిపారు

# స్టాప్ డయేరియా పై అవగాహన కార్యక్రమం




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ఈనెల 1వ తేదీ నుంచి ఆగస్టు 30 తారీఖు తేదీ వరకు జరిగే స్టాప్ డయేరియా ప్రోగ్రాం లో భాగంగా మంగళవారం ఉదయం 12గంటలకు స్థానిక పార్నపల్లి రోడ్ లో ఉన్న జయమ్మ కాంప్లెక్స్ నందు అవగాహన కార్యక్రమం మున్సిపల్ రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత త్రాగునీరు తినే తిండి పదార్థములు వాటిపైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ వర్షాకాల సీజన్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే మనం సీజనల్ వ్యాధుల నుండి కాపాడుకొనగలము అవి రాకుండా ఏమేమి జాగ్రత్తలు తీసుకుని వలెను వాటి గురించి క్లుప్తంగా చుట్టుపక్కల చిరు వ్యాపారస్తులకు,చిన్న చిన్న హొటల్ యజమానులకు తెలియజేసి వారందరూ కూడా ప ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలనని మున్సిపల్ కమిషనర్ జి. రమణారెడ్డి తెలపడం జరిగినది. ఈ అవగాహన మీటింగ్ నందు మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ టీ. మురళీధర్ గారు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది

# విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని ఎరువుల దుకాణాలలో మంగళవారం విజిలెన్స్ మరియు మండల వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న షాప్ యజమానులు షాపులను మూసివేశారు. తనిఖీలలో భాగంగా నాలుగు ఎరువుల దుకాణాలను తిరుపతి విజిలెన్స్ వ్యవసాయ అధికారులు సీజ్ చేశారు. అధికారుల తనిఖీలలో లక్షల రూపాయలు విలువచేసే అనుమతి లేని ఎరువులు మరియు మందుల అమ్మకాలు జరిగినట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు కల్తీ ఎరువులను, కల్తీ మందులను, కల్తీ విత్తనాలను నియంత్రించి నాణ్యమైన ఎరువులు రైతులకు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేటి నుంచి పీర్ల మహోత్సవాలు

వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లె పట్టణ పరిధిలోని చింతలమడుగుపల్లి గ్రామంలో నేటి నుంచి 17వ తేదీ వరకు పీర్ల పండుగ మహోత్సవాలు ఉంటాయని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈనెల 15న చిన్న సరిగెత్తు, 16న విడిదినం, 17న పెద్ద సరిగెత్తు, అదేరోజు రాత్రి అగ్ని గుండం ప్రవేశం, ఆర్కే స్టార్ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 18వ తేదీన మేళ వాయిద్యాలు, కనక తప్పెట్లతో స్వామివారి ఊరేగింపు ఉత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులందరు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకోవాలని వారు కోరారు.

# పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

## మండల కన్వీనర్ పాలగిరి సిద్ద



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం కదిరినాయునికోట గ్రామ సచివాలయంలో తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లి జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ద ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఆవిష్కరణ చేశారు. అనంతరం పాలగిరి సిద్ద మాట్లాడుతూ పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయమని, పేదల పాలిట వరంగా ఇసుకను ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి,భాస్కర్ రెడ్డి, తోట గిరిధర్,రెడ్డప్ప,నారాయణస్వామి,.అనిల్ కుమార్, రఫీ,లక్ష్మీపతి,నరసింహులు,.హరి,రమణ, నాగిరెడ్డి, కేశవ,.సోము నాగభూషణ్.,గాండ్ల రెడ్డప్ప,.శీనా,టైలర్ రమణ,.విశ్వనాథ్, శంకర,సతీష్, .సోమశేఖర్. మునుస్వామి .సుదర్శన్,మల్లెం అనిల్. జగడం అనిల్ .రమణ మరియు టీడీపి, జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు తప్పక పాటించాలి : ఎస్ఐ



సుండుపల్లె మేజర్‌న్యూస్: వాహనదారులు నిబంధనలు తప్పక పాటించాలని అన్నమయ్య జిల్లా టి సుండుపల్లె ఎస్ఐ ఎస్ఎంకె హుస్సేన్ తెలిపారు. సుండుపల్లె మండల కేంద్రంలోని భైరవగుట్ట వద్ద ఆయన వాహనదారుల వాహనాల పత్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, వాహనాలకు సంబంధించిన పత్రాలను వాహనాలలోని ఉంచుకుని ప్రయాణించాలని, అలా లేని పక్షంలో పోలీసులు విధించు జరిమానాలకు గురికావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని పలు వాహనదారులకు ఆయన జరిమానాలు విధించారు. కార్యక్రమంలో ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి దుర్మార్గాలు ఆపక పోతే ప్రజా పోరాటాలు తప్పవు

### ప్రజా సంక్షేమం విస్మరించి, అసత్య ప్రచారం తగదు
### నగర మేయర్ కె. సురేష్ బాబు



కడప అర్బన్ మేజర్ న్యూస్: టిడిపి నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న దుర్మార్గాలు ఆపక పోతే ప్రజా పోరాటాలు తప్పవని నగర మేయర్ కె సురేష్ బాబు అన్నారు మంగళవారం జిల్లా పరిషత్తు లోని చైర్మన్ గెస్ట్ రూం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజలకు కల్ల బొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండా ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో నయవంచన చేశాడని మండిప డ్డారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా నెల కూడా కాలేదని ఇచ్చిన హామీలు అమలు పరచక పోగా రివర్స్ లో తమ నాయకుల పై అసత్య ప్రచారం మొదలు పెట్టారని విమర్శించారు కర్త, కర్మ, క్రియ లాగా పచ్చ మీడియా యజమాని రాధ కృష్ణ ఏది రాస్తే దాన్ని చంద్రబాబు తోపాటు ఆపార్టీ నాయకులు అమలు చేస్తూ,తమ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దుష్ప్రచారాన్ని మొదలు పెట్టారని వాపోయారు జగన్ మోహన్ పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపి గా పోటీ చేస్తున్నాడని అదేవిధంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కూడా రాజీనామా చేస్తున్నట్లు తమ వర్గం చేత దుష్ప్రచారం, అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండి పడ్డారు ఇందులో ఎలాంటి నిజం లేదని కొట్టి పారేశారు ఆంధ్రకు ఎలాంటి సంబంధం లేని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేత ఇలాంటి ప్రచారం చేయించడం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు మళ్లీ చంద్రబాబు, రేవంత్ రెడ్డిల ఓటు కు నోటు కేసు తెరపైకి రావడాన్ని ప్రజలు గమనిస్తున్నారనే విషయాన్ని డైవర్ట్ చేసేందుకు ఇలాంటి అవాస్తవం ప్రకటనలు చేయిస్తున్నారని మండి పడ్డారు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయక పోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# డాక్టర్ అయేషా సుల్తాన్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్



ఖాజీపేట, మేజర్న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సచివాలయంలో ఉన్న సిబ్బంది 30 మంది గర్భిణీ స్త్రీ లను స్రీనింగ్ చేయడం జరిగింది డిప్యూటీ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి.మల్లేసు సార్ విస్ట్ చేసి ప్రధాన మంత్రి సురక్షిత్ మంత్రిత్వ అభియాన్ ( పి.ఎం.ఎస్.ఎం.ఏ) ప్రతి గుర్భావతి మొదటి గర్భం బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని తెలియజేసారు. జననీ సురక్ష యోజన, గురించి, జె.ఎస్.కె తెలియజేసారు. 2,వ త్రైమాసికం మరియు 3 త్రైమాసికం లో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీలను అన్ని పరీక్షలు చేసి వైద్య సేవలు అందించబడును. హిమోగ్లోబిన్ పరీక్షలు, బ్లడ్ షుగర్ పరీక్షలు, బ్లడ్ గ్రూపుంగ్, వి. డి. ఆర్. ఎల్.. హెచ్, ఐ. వి, హెబ్. బి. యస్. ఏ. జి. పరీక్షలు ఎత్తు బరువు యూరిన్ ఐరన్ టాబ్లెట్స్ ప్రముఖత ఆకుకూరలు గుడ్డులు, సమత్తుల (బాలన్స్డ్ డైట్ ) కిల్కరి అప్ డాక్టర్ అనిత అసలహాలు తెలియజేసారు. డాక్టర్ అయేషా సుల్తాన్ మాట్లాడుతూ 2016 నుండి పి.ఎం.ఎస్.ఎం.ఏ ప్రారంభం చేశారు మన్కికి బాత్ జులై 2016 మాత శిశు మరణాలు రేటు నియంత్రణ కోసం గర్భిణీ స్త్రీలకు సరైన పోషణ ఆహారాలు అందలి గర్భిణీ స్త్రీ లందరికి సమగ్రమైన మరియు నాణ్యమైన ప్రసవంతరం సంరక్షణ అందించివలయును తెలిపారు. ఈ కార్యక్రమం లో సి.హెచ్.ఓ ఎస్. స్వర్ణలత, మహిత, మౌలిక, హెల్త్ అసిస్టెంట్, సంతమ్మ, సుజాత, ఎం.సీ.పీ కార్డు ప్రముఖత్య వివరిచారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం. ఆశ నోడల్ ఆఫీసర్, ఈ. అరుణకుమారి. సూపెర్వైసోర్, బి. కృష్ణ ప్రియ. ల్యాబ్ టెక్నీషియన్. దుర్గ ప్రసాద్, స్టాఫ్ నర్స్, సుప్రజ, ఫార్మసీ ఆఫీసర్, కేశవయ్య, పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి కువైట్ యాదవ సంఘం ఆర్థిక సహాయం



అట్లూరు, మేజర్ న్యూస్: మండల పరిధి లోని అట్లూరు క్రాస్ రోడ్డు వద్ద ఎల్లు గారి పల్లె పునరావాస కాలనీకి చెందిన మేకల గంగమ్మ భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ పోషణకు ఆర్థిక స్తోమత లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోంది ఆమె కూడా ఈ మధ్య అనారోగ్యానికి గురికావడంతో వైద్యం కోసం, కుటుంబ పోషణ కోసం కువైట్ యాదవ సంఘాన్ని ఆశ్రయించడంతో కువైట్ యాదవ సంఘం అధ్యక్షులు చల్ల బాబు యాదవ్, అట్లూరు మండల అధ్యక్షులు ఆవుల పోలు మునయ్య యాదవ్ లు వృద్ధురాలికి 30 వేల రూపాయలు ను ఆర్థిక సహాయాన్ని పంపించడం జరిగింది. ఈ నగదు మొత్తాన్ని మంగళవారం మేకల గంగమ్మ కు బద్వేల్ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్, ఆవుల పోలు రమణయ్య, పగిడి పెద్ద ఎల్లయ్యలు కలిసి ఆమెకు 30 వేల ఆర్థిక సాయం అందించారు, ఆపదలో ఆదుకున్న కువైట్ యాదవ సంఘానికి గంగమ్మ కృతజ్ఞతలు తెలిపారు కువైట్ యాదవ సంఘం అధ్యక్షుడు చల్లా బాబు యాదవ్ , బద్వేల్ బుర్రి రాజా యాదవ్ లు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా గత పది సంవత్సరాల కాలంలో అనేక మంది కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం జరుగుతోందని ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కువైట్ యాదవ సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



రాజంపేట, మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం ఉదయం రాజంపేట మండలం, అరుంధతి వాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్రంలోని సూపర్వైజర్ ను మరియు ఉద్యోగులను వివిధ విషయాలపై ప్రశ్నించారు. 13 మంది పిల్లలకు గాను ముగ్గురు పిల్లలు మాత్రమే ఉండడం, మధ్యాహ్నం 12 అయినప్పటికీ భోజనాన్ని తయారు చేయకపోవడం, రిజిస్టర్ లను సవ్యంగా నిర్వహించకపోవడం పట్ల అంగన్వాడి ఉద్యోగుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయకపోవడం పట్ల ఆమెపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై సూపర్వైజర్ కు మరియు అంగన్వాడి కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. త్వరలో ఇదే అంగన్వాడీ కేంద్రానికి మళ్ళీ వస్తానని, పూర్తిస్థాయిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహించబడాలని ఆదేశించారు. అనంతరం, ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఈ విషయంపై ప్రస్తావిస్తూ .... ఆర్డిఓ, తాసిల్దార్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాజంపేట తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా సీడ్స్, ఫర్టిలైజర్ షాపులు

### అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా ఏర్పాటు
### నిషేధంపై నిర్లక్ష్యం,
### యధేచ్ఛగా పురుగుల మందులు ఎరువులు విక్రయాలు
### కొరవడిన వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ



తొండూరు మేజర్న్యూస్: తొండూరు మండలంలోని పలు గ్రామాలలో సీడ్స్ ఫర్టిలైజర్ షాపులు పుట్టగొడుగుల్లా,వెలుస్తున్నాయ్ని వానాకాలం సీజన్ మొదలు కావడంతో అన్నదాతలు స్థానికంగా ఉన్న సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్ షాపులకు వెళ్లి పత్తి, మొక్కజొన్న విత్తనాలను కొనుగోలు చేస్తున్నార్ను రైతులు పంటల సాగులో వినియోగించే పలు పురుగుల మందులను ప్రభుత్వం నిషేధించింద్ని అయితే నిషేధన్ను ప్రకటనలకే పరిమితమైంద్ని వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వ్యాపారులు వాటి యథేచ్ఛగా విక్రయిస్తున్నార్ను నిషేధిత పురుగుమందులను ఇతర రాష్ట్రాల నుంచి ఎలాంటి బిల్లులు లేకుండా దిగుమతి చేసుకుంటున్న వ్యాపారులు రైతుల అంట్టగట్టి అధిక లాభాలను అర్థిస్తున్నార్ను అధికారుల తనిఖీల్లో నకిలీ, నిషేధిత పురుగుమందులు స్వాధీనం చేసుకుంటున్నారని కానీ కేసులు నమోదు చేయకపోవడంతో వ్యాపారులు షరా మాములుగా వాటిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నార్ను ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు పురుగుల మందులు కొనుగోలు చేసి ఇక్కడ అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నార్ను ఉదాహరణకు లీటరు గ్రైసిల్ పురుగుమందు ర్నూ 300 చొప్పున కంపెనీ వద్ద కొనుగోలు చేసి రైతుకు ర్నూ 600 నుంచి 900 వరకూ అమ్ముతున్నార్ను ఈ విధంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పురుగుమందులకు బిల్లులు ఉండవ్ను రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారం చక్కగా కొనసాగిస్తున్నార్ను నిర్వాహకులు దిగుబడి బాగా వస్తుందంటూ పలు కంపెనీ నుంచి ఆఫర్లు,లాభాలు బాగా వచ్చే విత్తనాలను అంట్ట కడుతున్నార్ను దీనికి తోడు పంటల తెగులు నివారణకు దుకాణాల నిర్వహకులు రైతులకు ఇష్టం వచ్చిన పెస్టిసైడ్స్, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నార్ను పలు సీడ్స్, పెస్టిసైడ్స్ కంపెనీలు డీలర్లకు విదేశీ టూర్లు,ప్రత్యేక ప్యాకేజీల ఆఫర్లు ఇస్తుండడంతో ఆ కంపెనీలకు చెందిన విత్తనాలు,పెస్టిసైడ్ ను రైతులకు మాయమాటలు చెప్పి విక్రయిస్తున్నార్ను ఎక్కువగా టార్గెట్లు పూర్తిచేసిన డీలర్లను జల్సాల కోసం పలు కంపెనీలు టూర్లుకు పంపిస్తున్నాయ్ని కానీ నకిలీ విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు మాత్రం పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నార్ను ఈ క్రమంలో అప్పులు ఎక్కువై ఆత్మకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయ్ని ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండలంలోని పలువురు రైతులు కోరుతున్నారు.

www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# ఉర్దూ ఉన్నత పాఠశాలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని మునిసిపల్ ఉర్దూ హైస్కూల్ నందు విద్యార్థులకు నియోజకవర్గం శాసనసభ్యులు షాజ హాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరై పుస్తకాలను పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేను పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు సాదర స్వాగతం పలికి శాలువ,పూలమాల, పుష్పగుచ్చాలు అందించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ప్రాంగణంలో పర్య టించి సమస్యలను గుర్తించి, మౌలిక వసతులపై ఆరా తీశారు. మధ్యా హ్నం భోజనం నాణ్యతను మరి కోడిగుడ్లను పరిశీలించి విద్యార్థులతో రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తా మని, చక్కగా చదువుకొని ఉజ్వల భవిష్యత్తు అందుకోవాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యా బోధనతో ప్రతి విద్యార్థి నుండి ఉత్తమ ఫలితాలు రాబట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తులు

## పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ టి.వి రమణయ్య



చెన్నూరు మేజర్ న్యూస్ : పశుపోషణలో పాడి రైతులు నాణ్య మైన పశుగ్రాసం వాడడం ద్వారా అధిక పాల దిగుబడులు సాధించ వచ్చని కడప డివిజన్ పశు సంవ ర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ టి.వి రమణయ్య పేర్కొ న్నారు. పశుగ్రాస వారోత్స వాల సందర్భంగా సోమవారం మండల పశు వైద్యాధికారి డా.జి.ఉపేంద్ర ఆధ్వర్యంలో చెన్నూరులోని పాడి రైతులకు పశు గ్రాస రకాల ప్రాముఖ్యత పై కల్పించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పాడి రైతులతో మాట్లాడుతూ పశువులకు పచ్చిమేత వేయడం వల్ల అధిక పాల ఉత్పత్తులు సాధించవచ్చన్నారు. బహు వార్షిక రకాలైన సూపర్ నేపియర్, ఏపీబిఎన్,సిఓ-1,సిఓ-2,సిఓ-3,వార్షిక పశుగ్రాస రకాలైన ఎస్ ఎస్ జి-898,మొక్కజొన్న రకములు లుసర్న్ గడ్డి తప్పని సరిగా పాడి రైతులు పచ్చిగడ్డి సాగు చేసుకోవాలని సూచించారు. పశు గ్రాస చెట్లు రకములైన సబాబుల్,అవిశ విత్తనాలు నాటుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి అవగాహనా కల్పించారు. ప్రతి సంవత్సరం జులై 7 నుంచి 14 వ తేదీ వరకు పశుగ్రాస వారోత్సవాలు ప్రతి మండలంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తా రన్నారు. సబ్సిడీ ధరతో విత్తనాలు,గడ్డి కత్తిరించే యంత్రాలను గురించి వివరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో సమస్యలను పరిష్కరించండి



కడప రూరల్ మేజర్ న్యూస్: శిల్పారామం నందు పనిచేస్తున్న కార్మికులకు, సిబ్బందికి కనీస వేతనాలకు నోచుకోవడం లేదని, వినోదకరమైన ఆట వస్తువుల మరమ్మ త్తులకు కూడా నోచుకో లేదని రవిశంకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్‌సిపి బృంద సభ్యులతో కలసి ఆయన శిల్పారామం నందు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కడప నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వినోదాన్ని ఆహ్లాదాన్ని పంచే శిల్పారామం కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదని, శిల్పారామాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు తగినంత మంది సిబ్బంది లేరని ఉన్న కొద్దిమందితోనే పనులు సాగిస్తున్నారని, ఊరికి వెలుపల ఉన్న ప్రాంతం కనుక తేళ్లు, జరూలు, మండ్రగబ్బలు, పాములు మొదలైన విషపురుగులు అధికంగా తిరుగుతూ ఉన్నాయని కార్మికు లందరికీ బూట్లను, గ్లౌజులను అందించాలని, శిల్పారామం ప్రధాన గేటు కుడి ఎడమల భాగాలలో నిరుపయోగంగా 13కెవి విద్యుత్ వైర్లు వేలాడుతున్నా యని వాటను తొలగిం చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తస్లీమ్, నాయకులు విజయ్ కుమార్, గంగన్న, పెంచలయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి పంచలోహ వినాయక విగ్రహం వితరణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏబిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేం ద్ర స్వాములవారి ఆలయానికి పంచలోహ వినాయక విగ్రహన్ని అందించినట్లు ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. మంగళ వారం మదనపల్లె నవయుగ స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి,విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, శ్రీగోవిందమాంబ సమేత జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంలో నిత్యపూజ నిర్వహించుట కొరకు భక్తితో శ్రీ మహా గణపతి దేవుని పంచలోహ విగ్రహం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భం గా అర్చకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య భోగభాగ్యములు ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తు, ఆశీర్వాదం అంద జేశారు. అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షంతో ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే ప్రజలందరికి స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకొన్నారు. కార్యక్రమంలో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయట్రస్టు, భక్తబృందం అర్చక బృందం, విశ్వ బ్రాహ్మణ సంఘం, నవయుగ స్వర్ణకార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బి. కొత్తకోట మండ లంలోని గోళ్లపల్లి జడ్పీ హైస్కూల్లో మానవత సేవా సంస్థ కన్వీనర్ రిటైర్డ్ టీచర్ జి. రామచంద్రారెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు ప్రోత్సా హక నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో 2023-24కు చెందిన పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన మొదటి ర్యాంకు పి. నరేంద్ర రూ. 3000, రెండవ ర్యాంకు బి. రాజేష్ రూ. 2000, మూడవ ర్యాంకు పి.తనుశ్రీ రూ.1000, విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందించారు. కార్యక్రమం లో మానవత సేవ సంస్థ సభ్యులు ఎన్. కృష్ణారెడ్డి, హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు కుమార్ రెడ్డి, రమేష్ బాబు, శ్రీరాములు, భాస్కర్‌నాయుడు, అన్వర్, శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన డీవీఎంసీ నాగలక్ష్మి



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్ నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన లోతేటి శివశంకర్‌ను డివిఎంసీ సభ్యురాలు ఎన్ నాగ లక్ష్మి కలెక్టర్‌ను కలిసి బుకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ కడప జిల్లాలోని దళిత బహుజన బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించాలని కోరారు ఆ వర్గానికి అన్యాయం జరుగుతోందని చెప్పారు ప్రత్యేక దళితుల పై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు ప్రజల పట్ల వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కడప ప్రజలు ఎదురు చూస్తున్నా రని తెలిపారు జిల్లాలో అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. కడప జిల్లా కలెక్టర్‌గా పదవి చేపట్టడంతో జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నా రని చెప్పారు ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఆమె కోరారు

# ప్రధాన రహదారులను శుభ్రపరచండి

## గ్రామ పంచాయతీ ఇఓకు వినతిపత్రం



వేంపల్లె మేజర్ న్యూస్: రోడ్ల విస్తరణ పనుల నిమిత్తం చేపట్టిన పనుల కారణంగా ప్రధాన రహదా రుల్లో దుమ్ము ధూళితో నిండి ఉన్నాయని, వాటిని వెంటనే తొల గించి, ప్రధాన రహదారులను శు భ్రపరచాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా కోరారు. మంగళవారం బిజెపి నాయకులతో కలిసి వేంపల్లె గ్రామ పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డికి వినతి పత్రం అందజేశారు. వేంపల్లె పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలైన పులివెందుల రోడ్డు, కడప రోడ్డులో ఎక్కడ పడితే అక్కడ దుమ్ము ధూళితో నిండి ఉన్నాయని ఆమె చెప్పారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కార్యక్రమంలో సునీల్, ప్రసాద్ రెడ్డి, చరణ్ పాల్గొన్నారు.

# మంత్రి రాం ప్రసాద్ రెడ్డిని అభినందించిన అధికారులు



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: జెడ్పీ సర్వ సభ్యసమా వేశంలో పాల్గొనే నిమిత్తం మంగళ వారం ఉదయం కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి శు భాకాంక్షలు తెలియ జేశా రు. మంత్రిని కలసిన వారిలో డిటిసి మీరా ప్రసాద్, కడప ఇంచార్జీ ఆర్టీవో వెంకటపతి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, ఎం.ఆర్.వో వెంకట రమణ, ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి, పలువురు అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, రవాణా శాఖ, అధికారులు సిబ్బంది సమన్వ యంతో పనిచేసి ప్రమా దాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో మీడియా వారు కూడా ఉన్నారు.

### జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా శోభాయాత్ర




సుండుపల్లి మేజర్ న్యూస్ ఏబీవీపీ 76వ అభివ దినోత్సవం సందర్భంగా సందర్భంగా సుండుపల్లి మండలంలోని ఎంకేఆర్ జూనియర్ కళాశాల వద్ద నుండి బస్టాండ్ వరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జులై ఏడవ తేదీన స్థాపించబడింది విద్యార్థుల కోసం పోరాటాలే కాకుండా విద్యారంగ వ్యవస్థలలో లోపాలను ఎత్తి చూపడమే కాకుండా సేవా రంగంలో కూడా దేశంలో అనేక కార్యక్రమాలు ఏబీవీపీ సంస్థ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నందకిషోర్, హరి,సిద్దేశ్వర, ఎంకే జూనియర్ కాలేజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఏసియం పిచికారీ



వేముల మేజర్ న్యూస్: వేము ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ములో దోమల నివారణ కొరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచి కారీ చేయడమైనది. ఈ కార్యక్రమం లో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య మట్లాడుతూ హాస్టల్ సెల వులు పూర్తి చేసుకొని పునః ప్రారంభించడంతో ముందుస్తు జాగ్రత్త చర్యలుగా జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యొక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుంది అని సిద్ధయ్య తెలిపారు.

# కడప ఉక్కు పరిశ్రమను నిర్మించాలి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: నూతనంగా ఏర్పడిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం కడపకు వచ్చిన రాష్ట్ర రవాణా యువ జన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆర్‌అండ్ బి అతిధి గృహంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడియస్ య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బారాయుడు, ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.జయవర్ధన్ మాట్లాడుతూ లక్షలాది మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రంలో కోరారు ఉమ్మడి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఒకు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాలని